# I PUC TELUGU

# SET - 1

Time : 3 Hours 15 Minutes | Max. Marks: 100

**I. క్రింది వానికి ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

1. నన్నయ ఏ కాలము వాడు?
2. కన్యక ఎవరిని పూజించటానికి కోవెలకు వెళ్ళింది?
3. పోతనగారి బిరుదమేమి?
4. ఆంజనేయుని తల్లి ఎవరు?
5. గోదావరి ఎలా ప్రవహించి వచ్చింది?

**II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

6. శశము అనగానేమి?
7. బసవేశ్వరుని తల్లిదండ్రులెవరు?
8. సౌరశక్తి అని దేన్నటారు?
9. స్వామి వివేకానందుని అసలు పేరేమి?
10. త్యాగయ్య గురవు ఎవరు?

**III. క్రింది పద్యాల్లో ఒకదానిని పాద భంగము లేకుండా పూరించండి.** **1 × 5 = 5**

11. ఎవ్వనిచే జనించు ..................... శరణంబు వేడెదన్.
12. అది రమణీయ పుష్పవన ...................... మెట్ల మీదుగన్.

**IV. ఈ క్రింది పద్యాల్లో ఒకదానికి భావం రాయండి.** **1 × 5 = 5**

13. తేజిత బాణహస్తు దృఢదీర్ఘమలీమస కృష్ణదేహు గ్ర
    ష్ణాజీన వస్త్రునస్త్ర విషయాప్త విషాదు నిషాదు జూచియా
    రాజకుమారులందఱు బరస్పర వక్త్రవిలోకన క్రియా
    వ్యాజమునం దదీక్షణ నివారితులై రతిమత్సరంబునన్

14. జనకుని భంగి రామనృపచంద్రుని నన్నును దల్లిమారుగా
    గని కొలువంగ నేర్చు గుణగణ్యుని లక్ష్మణు నీతిపారగున్
    వినదగ రాని పల్కులవివేకముచేతను బల్కినట్టి యా
    వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా!

**V. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

15. ఏకలవ్యుడు ఏరీతిగా అస్త్రవిద్యలన్నీ నేర్చుకున్నాడు?
16. గజేంద్రుడు విష్ణువును ప్రార్థించిన విధమెట్టిది?

17. సీత ఎదుట నిలిచి హనుమంతుడేయని పలికాడు?

18. గంగలో వదలడానికి ముందు కుంతి ఏమని దుఃఖించింది?

**VI. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

19. మృగములన్నియు కలిసి సింహముతో పలికిన పలుకులేవి?

20. భూమిపై ప్రాణులమనుగడకు సూర్యుడే ఆధారం ఎలా?

21. సావిత్రి సత్యవంతుని ఎలా బ్రతికించుకుంది?

22. స్వామివివేకానందుడు సన్యాసం స్వీకరించిన విధం?

**VII. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

23. పట్నమేలే రాజు అయితే రాజునేలే దైవముండడో

24. శరణార్థిని నన్నుగావవే!

25. నినుబోలిన రత్నము నాకు దక్కునే.

**VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

26. వంతు నీ పాలంబడియె

27. అయ్యా! మీరెవ్వరు? ఏమి చేయడానికిలావచ్చారు

28. నిధిచాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా!

**IX. క్రింది వానిలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రము రాయండి.** **4 × 2 = 8**

29. అనుజ్ఞవడసి

30. కలడందురు

31. అక్కోమలి

32. స్వారియొనర్చిన

33. చిట్టెలుక

34. సరసంపుమాట

**X. గణ విభజన చేసి యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెల్పండి.** **1 × 5 = 5**

35. 'పొత్తులలోని బిడ్డనికి పుట్టియు పుట్టకముందె యెవ్వరో'

**XI. ఇందులో గల అలంకారమును వివరించండి.** **1 × 5 = 5**

36. 'వినడె, చూడడె, తలపడె, వేగరాడె'

**XII. విటిలో రెండింటికి సొంతవాక్యాలు రాయండి.** **2 × 3 = 6**

37. అభయహస్తం

38. నడుము బిగించు

39. కంటికి రెప్పలాగ

40. గగన కుసుమం

**XIII క్రింది వానిలో ఒకదానిని గూర్చి లేఖ రాయండి.** **1 × 5 = 5**

41. సెలవుమంజూరుకోసం కళాశాల అధ్యక్షులకు లేఖ.

42. ఉద్యోగానికి ధరఖాస్తుచేస్తూ జిల్లా విద్యాశాఖాధికారికి లేఖ.

**XIV. క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసము రాయండి.** **1 × 10 = 10**

43. మాతృ భాషలో విద్యాబోధన.

44. అవినీతి నిర్మూలన

45. పరిశుభ్రత – పచ్చదనము.

**XV. ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

శంతనుడు హస్తినాపురరాజు. అతని కొడుకే గాంగేయుడు. శంతనుడు దాశరాజు కుమార్తైన సత్యవతిని ప్రేమిస్తాడు. తండ్రి కోరిక తీర్చేందుకై జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటాననీ, సత్యవతి కుమారునికే రాజ్యం అప్పగిస్తాననీ ప్రతిజ్ఞచేసి 'భీష్ముడైనాడు' గాంగేయుడు. సత్యవతీ శంతనులకు చిత్రాంగదుడు విచిత్రవీర్యుడు అనే కొడుకులు కలిగారు. చిత్రాంగదుడు చనిపోయిన తరువాత విచిత్రవీర్యుడు రాజవుతాడు. ఆపై అతడు కూడా చనిపోతాడు. అంబ, అంబాలిక అతని భార్యలు, వారిద్దరికి సంతానంలేదు. సత్యవతి వ్యాసుణ్ణి తలచుకోగా అతడు ప్రత్యక్షమవుతాడు. కురువంశాన్ని నిలబెట్టమని సత్యవతి కొరుతుంది వ్యాసుడు అంగీకరిస్తాడు

46. శంతనుని కొడుకెవరు?

47. గాంగేయునికి గల మరొక పేరేమి?

48. అంబ, అంబాలిక ఎవరి భార్యలు?

49. సత్యవతి ఎవరిని తలచుకొన్నది?

50. సత్యవతి ఎవరి కుమార్తై?

❑❑❑❑

# I PUC TELUGU

# SET - 2

Time : 3 Hours 15 Minutes Max. Marks: 100

**I. క్రింది వానికి ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

1. నన్నయ ఎవరి ఆస్థానములోనివాడు?
2. కన్యక నగలను ఏమిచేసింది?
3. పోతన ఇతర రచనలేవి?
4. సుగ్రీవుని మంత్రి ఎవరు?
5. గోదావరి దేనితోహస్తాలు కలిపింది?

**II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

6. కంఠీరవయనగానేమి?
7. బసవేశ్వరుని భార్యపేరేమి?
8. సౌరశక్తివల్ల ఎన్ని డిగ్రీలదాక వేడిమిని పొందవచ్చు?
9. స్వామి వివేకానందుడు ఎప్పుడు మరణించెను?
10. త్యాగయ్య సమాధిపై ఆలయ నిర్మాణం చేసినవారెవరు?

**III. క్రింది పద్యాల్లో ఒకదానిని పాద భంగము లేకుండా పూరించండి.** **1 × 5 = 5**

11. అలవైకుంఠపురంబులో .................... గుయ్యాలించి సంరంభియై.
12. పున్నమచందమామ సరిపోయెడు ...................... మాటగదోయి నాయనా.

**IV. ఈ క్రింది పద్యాల్లో ఒకదానికి భావం రాయండి.** **1 × 5 = 5**

13. నీవిభుడబ్ధిదాటి ధరణీతలనాథులు సన్నుతింప సు
    గ్రీవ సుషేణ ముఖ్య బలబృందముతో నరుదెంచి నీచునిన్
    రావణునాజిలో దునిమి రాజసమొప్పగ నిన్నుగొంచు సే
    నావళి తోడ నీపురికి నారయనేగు నిజంబు నమ్ముమా.

14. 'ముని మంత్రమ్ము నొసంగనేల?' ఇడెబో మున్ముందు మార్తాండు ర
    మ్మని నే కోరగనేల? కోరితినిబో అతండు రానేల? వ
    చ్చెనుచో కన్నియనంచు నెంచక ననున్ జేపట్టగానేల? ప
    ట్టెనుచో పట్టి నొసంగనేల? అడుగంటెన్ కుంతి సౌభాగ్యముల్.

**V. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

15. ఏకలవ్యుడు కౌరవ పాండవులకు తనను గూర్చి ఏమని తెల్పాడు?
16. విష్ణువు తన చక్రంతో మొసలిని ఎలాచంపాడు?

17. సీత తన సందేహాన్ని హనుమంతునితో ఎలా చెప్పింది?

18. కుంతి పెట్టెను అమర్చడానికి ఏమిచేసింది?

**VI. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

19. కుందేలు తన ప్రాణమును కాపాడుకొనుటకై పన్నిన ఉపాయమేమి?

20. వ్యవసాయ రంగంలో సౌరశక్తి ఎలా ఉపయోగపడుతుంది?

21. సావిత్రి సత్యవంతుని వివాహమాడిన విధం తెల్పండి?

22. ఉన్నత స్థితి చేరుకోవడానికి స్వామి వివేకానందుడిచ్చిన సలహాలను వివరించండి?

**VII. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

23. పరువు నిలుపను పౌరుషము మీకేల కలుగదొకో.

24. వినడె, చూడడె, తలపడె, వేగరాడె.

25. కన్నకడుపన్నది కాంతలకింత తీపియే.

**VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

26. కుట్టిన తేలంద్రు కుట్టకున్న కుమ్మరి పురువంద్రుగాదే.

27. నీవెరుగని ధర్మమేదీలేదు.

28. అయితే ఆడబ్బును దేవుడే కాపాడు కుంటాడు.

**IX. క్రింది వానిలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రము రాయండి.** **4 × 2 = 8**

29. ఏమిసేతు

30. కాఋులాడు

31. అగ్గజేంద్రుడు

32. స్వారియొనర్చిన

33. నట్టిల్లు

34. సరసంపుమాట

**X. గణ విభజన చేసి యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెల్పండి.** **1 × 5 = 5**

35. 'పొత్తులలోని బిడ్డనికి పుట్టియు పుట్టక ముందె యెవ్వరో'

**XI. ఇందులో గల అలంకారమును వివరించండి.** **1 × 5 = 5**

36. 'వెడవెడ సిడిముడి తడబడ'

**XII. వీటిలో రెండింటికి సొంతవాక్యాలు రాయండి.** **2 × 3 = 6**

37. అభయహస్తం

38. నడుము బిగించు

39. కంటికి రెప్పలాగ

40. గగన కుసుమం

**XIII క్రింది వానిలో ఒకదానిని గూర్చి లేఖ రాయండి. 1 × 5 = 5**

41. సెలవుమంజూరుకోసం కళాశాల అధ్యక్షులకు లేఖ.

42. ఉద్యోగానికి ధరఖాస్తుచేస్తూ జిల్లా విద్యాశాఖాధికారికి లేఖ.

**XIV. క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసము రాయండి. 1 × 10 = 10**

43. నిరుద్యోగ సమస్య

44. అవినీతి నిర్మూలన

45. మద్యపాన నిషేధము

**XV. ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5**

పుణ్యకర్మ లెక్కువగా చేసినవారు స్వర్గాది లోకములకు వెళ్ళి పుణ్యఫలములైన సుఖ భోగముల ననుభవింతురు. పుణ్యము నశించగనే వారు తిరిగి భూలోకమున జన్మింతురు అట్లే పాపములోనర్చినవారు నరకమునకేగి దుఃఖముల ననుభవింతురు, కాబట్టి మానవుడు సత్కర్మల నొనర్చి ఉత్తమ స్థితి నొందుటకు ప్రయత్నింపవలెను. ప్రారబ్ధ కర్మను మనము మార్చుకొనలేము. కాని భవిష్యత్తు మనచేతిలో నున్నదనుట నిశ్చయము. కావున మానవుడు సత్కర్మలొనర్చి ఉత్తమగతి నొందుటకు యత్నింపవలెను.

46. పుణ్యము చేసిన వారు ఏలోకమునకు వెళ్ళెదరు?

47. పుణ్యము నశించగనే తిరిగి ఏలోకమునకు వత్తురు?

48. పాపము లొనర్చిన వారు ఎచటికేగుదురు.

49. దేనిని మనము మార్చుకొనలేము.

50. మానవుడు ఎందుకొరకు ప్రయత్నించవలెను.

❒❒❒❒